
దర్శిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి


దర్శి: వైఎస్సార్ సెంటర్‌లో అన్నదానం ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి


ఇడుపులపాయలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

దర్శి:

నియోజకవర్గంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజశేఖరెడ్డి విగ్రహాల సముదాయాలను పూల మాలలతో అందంగా అలంకరించారు. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గడియారం స్తంభం సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సెంటర్‌లో హాజరైన ప్రజలందరికీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి అన్నదానం చేశారు. బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఒక సీఎం మరణించి 15 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ గుండెల్లో పెట్టుకుని ప్రజలు దేవుడిలా కొలుస్తున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు గాలిమూటి దేవప్రసాద్, జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, తుల్లూరి బాబూరావు, జగన్నాథం మోహన్‌బాబు, ఎంపీటీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, మాజీ జేసీఎస్ కన్వీనర్ మేడికొండ జయంతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేవీరెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చింతలపూడి శ్రీనివాసరెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి గురవారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యరమల మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు వెన్నపూస బాపిరెడ్డి, అంబటి వీరారెడ్డి, కొల్లా ఉదయ్ భాస్కర్, కుంటా అచ్చయ్య, కొడవటి జాన్, మజ్జువలి, కుందురు నరశింహారెడ్డి, వేమిరెడ్డి నాగప్రసాద్‌రెడ్డి, జంగా సుబ్బారెడ్డి, యన్నం సుబ్బారెడ్డి, వెన్నపూస రామిరెడ్డి, నుసుం గోవిందరెడ్డి పాల్గొన్నారు.

■ **దొనకొండ:** మండలంలోని పలు గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్థానిక బస్టాండ్ సెంటర్, చందవరం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖరరెడ్డి ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కాకర్ల కొనియాడారు. సర్పంచ్‌లు బాపనపల్లి మంగమ్మ శ్రీను, నూనె వెంకటరెడ్డి, రాచగొర్ల మహేష్, పత్తికొండ వెంకట సుబ్బయ్య యాదవ్, రాచగొర్ల బోడయ్య, బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, కసిబిసి నాగరాజు, తాల్లూరి లక్ష్మీ నగేష్, జొన్నకూటి సుబ్బారెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, పత్రా కొండయ్య, గొంగటి పోలిరెడ్డి, కాలూరి రమణయ్య, డి.ఇస్మాయేల్, గుమ్మా ఆదినారాయణ, రామగిరి హుస్సేన్, వీరంరెడ్డి అంకిరెడ్డి, ఎగ్గోని కృష్ణారెడ్డి, పెసల నారాయణరెడ్డి, కందుల వెంకటేశ్వరరెడ్డి, ఎస్‌పీ శ్రీనివాసులు, ఎబ్బిలి ఎర్రయ్య యాదవ్, పత్తికొండ వెంకటేశ్వర్లు యాదవ్, వీరపనేని వీరాచారి, ప్రసాద్, కొంగలేటి మోషే, గుడిపాటి నాసరయ్య, పిచ్చాల రామిరెడ్డి, నీరుడి అచ్చయ్య పాల్గొన్నారు. రుద్రసముద్రంలో జగన్ యూత్ ఆధ్వర్యంలో యువకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని చందవరంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

■ **కురిచేడు:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని స్థానిక బస్టాండ్ సెంటరులో, ఎస్సీ కాలనీ వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేశారు. మహాత్మా గాంధీ విగ్రహానికి, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీలు కానాల శివారెడ్డి, బుల్లం వెంకట నర్సయ్య, బయ్యవరం సర్పంచ్ మాలెపాటి నాగేశ్వరరావు, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, మేరువ సుబ్బారెడ్డి, షేక్ సైదా, ఊట్ల వెంకటేశ్వర్లు, ఎన్వీ నాగిరెడ్డి, నారు శ్రీనివాసరెడ్డి, నుసుం ప్రతాపరెడ్డి, పోతిరెడ్డి నాగిరెడ్డి, వెలుతుర్ల కొండలురెడ్డి, సిద్ధి వెంకటరెడ్డి, అంకె కృష్ణ, కె. నరసింహ, షేక్ మస్తాన్ వలి, మోటాటి పుల్లారెడ్డి, ఆసుపల్లి భాస్కరరెడ్డి, సయ్యద్ మహ్మద్ జానీ, గంగయ్య, బి సురేష్, మౌలాలీ, నుసుం సుబ్బారెడ్డి, అందె సుబ్బారెడ్డి, నుసుం బుజ్జి, బి.సుబ్బారావు, జి. ఫణీంద్ర, వీరాయపాలెం అంజయ్య, ఎం. కిరణ్‌బాబు, రమణారెడ్డి, సురేష్, పెద్దయ్య పాల్గొన్నారు.

■ **తాళ్లూరు (దర్శి):** మండలంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. తాళ్లూరులోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మండల కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ మారం వెంకారెడ్డిలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన పాలనలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. సర్పంచ్‌లు చార్లెస్, ఎస్‌కే వలి, ఎం.వెంకటేశ్వరరెడ్డి, చిమటా సుబ్బారావు, ముచ్చుమారి బ్రహ్మారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, నాయకులు మేడగం చంద్రశేఖరరెడ్డి, విష్ణు, మన్నేరెడ్డి, కైపు అచ్చిరెడ్డి పాల్గొన్నారు.

■ **ముండ్లమూరు (దర్శి):** దివంగత ముఖ్యమంత్రి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని వైఎస్సార్ సీపీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మారెళ్ల, ముండ్లమూరు, శంకరాపురం, చిన ఉల్లగల్లు, పెద ఉల్లగల్లు, పసుపుగల్లు, పులిపాడు, పూరిమెట్ల, రెడ్డినగర్, ఈదర, పోలవరం, ఉమామహేశ్వరపురం, వేంపాడు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ముండ్లమూరు, శంకరాపురంలో పులిహోర పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, మండల మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, మండల సచివాలయాల కన్వీనర్ మేడికొండ జయంతి, పాలడుగు చిరంజీవి, సోమేపల్లి సుబ్బయ్య, కిలారి పేరయ్య, బేతపూడి పేరయ్య, మేదరమెట్ల వీరయ్య, తాతపూడి దేవయ్య, శాంతకుమార్, అంబటి వెంకటేశ్వరరెడ్డి, రాగిపిండి చంద్రశేఖరరెడ్డి, బోడపాటి లక్ష్మణరావు, గండి దానియేలు, సురేష్, బాబూనాయక్, భిక్షాలురెడ్డి, సర్పంచ్‌లు జనమాల నాగేంద్రం, పిచ్చయ్య, మాజీ సర్పంచ్‌లు గొంది వెంకటప్పారెడ్డి, వలేటి సుబ్బారావు, తప్పెట నాగరాజు, డేవిడ్, జడా బాలు, మరియబాబు, ఏసుదాసు, కోటేశ్వరరావు, అశోక్ పాల్గొన్నారు.

ఇడుపులపాయలో వైఎస్సార్‌కు ఎమ్మెల్యే తాటిపర్తి నివాళి

యర్రగొండపాలెం: దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలో వైఎస్సార్ వర్ధంతిని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. యర్రగొండపాలెంలోని కొలుకుల రోడ్డులో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయల్దేరి బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పూలమాలవేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సొసైటీ అధ్యక్షుడు మేడగం వెంకటరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, పాస్టర్ల సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్.సుందరరాజు, వివిధ విభాగాల నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, మెడబలిమి చంద్రశేఖర్, వెన్నా మోహన్‌రెడ్డి, షేక్ ఫజుల్, షేక్ వలి, ఒంగోలు సుబ్బారెడ్డి, కందుల నాగార్జునరెడ్డి, హనుమా నాయక్, టి.రాంబాబు, జెంగల్ నాగయ్య, గోళ్ల కృష్ణ, ఎం.సుబ్బారావు, సింగా ప్రసాద్ పాల్గొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండలంలోని నరసాయపాలెంలో కందుల సత్యనారాయణ చౌదరి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.


దొనకొండ: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

■ **పెద్దారవీడు:** ప్రజారంజక పాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కొనియాడారు. మండల పరిధిలో దేవరాజుగట్టులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలో 19 పంచాయతీల్లో వైఎస్సార్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, మండల బీసీ నాయకులు తోకల ఆవులయ్య, మండల కోఆప్షన్ మెంబరు షేక్ నూర్‌అహ్మద్, సర్పంచులు గుడ్డెపోగు రమేష్ , పాలగిరి రామాంజనేయరెడ్డి, పొందుగుల వెంకటరెడ్డి, పార్టీ మండల సచివాలయ కన్వీర్ ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, వెన్నా శివకృష్ణారెడ్డి, దుద్దెల వెంకటరెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

■ **పెద్దదోర్నాల:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలానికి చెందిన పలువురు నాయకులు మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్‌లో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండారెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజల కడగండ్లను నివారించేందుకు వైఎస్ రాజశేఖరరెడ్డి వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. కార్యక్రమం అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. సర్పంచ్ చిత్తూరి హారిక, పార్టీ నాయకులు గుమ్మా యల్లేష్, లాలూనాయక్, యక్కంటి లింగారెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, చిట్టె వెంకటేశ్వరరెడ్డి, ఒంటేరు రమణయ్య, షేక్ ఇస్మాయిల్, బొగ్గరపు రమేష్, పల్లా మల్లికార్జున, వల్లభనేని పవన్ కుమార్, గొల్మారి రాజశేఖర్‌రెడ్డి, మొద్దు తిరుపతిరావు, మాండ్లవెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండల పరిధిలోని చిన్నదోర్నాలలో దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాసింపీరా, జంకె సుబ్బారెడ్డి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

■ **త్రిపురాంతకం:** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. త్రిపురాంతకంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీ నాయకులు ఎస్.సుబ్బారావు, ఆళ్ల కృష్ణారెడ్డి, పి.వెంకటలక్ష్మి, అన్న సుబ్రహ్మణ్యం, మోహన్‌దాస్, ముసలయ్య, రాజయ్య, గురవయ్య, బి.సుబ్బారావు, కోటి పాల్గొన్నారు.

■ **పుల్లలచెరువు:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో పదిలంగా ఉన్నాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సోమవారం మండలకేంద్రంలో, మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మనస్సుల్లో చిరుస్థాయిగా నిలిచాయన్నారు. ఆయన కుమారుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా తండ్రి బాటలోనే నడుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. ఎంపీపీ కె.వెంకటయ్య, సర్పంచ్‌లు ఎ.కోటరెడ్డి, టి.సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ రాములు, మండల ఉపాధ్యక్షుడు కె.రమణారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ జానికి రఘు, మండల సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర్లు, నాయకులు కాశయ్య, కాశిం, మైనారటీ నాయకుడు యూసఫ్‌ఖాన్, మంగేనాయక్ పాల్గొన్నారు. రోగులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు.

మహానేతకు నివాళి

మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ నాయకులు నివాళులర్పించారు. పార్టీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, కో కన్వీనర్ చల్లా యల్లరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఆర్‌వీ పిచ్చయ్య, పార్టీ నాయకులు డి.గోపాల్‌రెడ్డి, నక్కా చిన్నత్రిపురరెడ్డి, మల్లికార్జున్, రంగబాబు, నాయక్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, భాస్కరరెడ్డి, ఏసేబు, సరళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిహోర పంపిణీ చేసారు. దూపాడులో మాజీ ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి ఘనంగా నిర్వహించారు.


త్రిపురాంతకం: మహానేతకు నివాళులర్పిస్తున్న నాయకులు


త్రిపురాంతకం: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీపీ, నాయకులు


పుల్లలచెరువు: వైద్యశాలలో రోగులకు బ్రెడ్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు


వై.పాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


పెద్దదోర్నాలలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు అందజేస్తున్న నాయకులు


ముండ్లమూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ, నాయకులు


తాళ్లూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న వెన్నపూస వెంకటరెడ్డి


కురిచేడు: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

చిన్నారుల కుటుంబాలకు ఎమ్మెల్యే తాటిపర్తి పరామర్శ


చిన్నారుల కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి

పెద్దారవీడు: మార్కాపురం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న చిన్నారుల కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం పరామర్శించారు. మండలంలోని ఎస్.కొత్తపల్లిలో నీటి కుంటలో పడి ఆదివారం ముగ్గురు చిన్నారులు మృతి చెందిన విషయం తెల్సిందే. చిన్నారుల మృతదేహాలకు పోస్టుమార్టం కోసం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తాటిపర్తి వైద్యశాలకు వెళ్లి చిన్నారుల తల్లిదండ్రులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. పోస్టుమార్టం చేసే డాక్టర్లతో మాట్లాడి చిన్నారుల మృతదేహాలను ఇంటికి చేర్చేందుకు ట్రాలీ ఆటో మాట్లాడి వారికి దాహన సంస్కారాలకు రూ.12 వేలు ఇచ్చారని నాయకులు తెలిపారు. ఆయనతో పాటు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, ఎంపీటీసీ దుదేకుల పకీరయ్య, మండల కో ఆప్షన్ మెంబరు షేక్ నూర్‌అహ్మద్, సర్పంచులు పాలగిరి రామాంజనేయరెడ్డి, పాదుగుల వెంకటరెడ్డి, గుడ్డెపోగు రమేష్, నాయకులు దుద్దెల వెంకటరెడ్డి, గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వెన్నా శివకృష్ణారెడ్డి, మూల సత్యంరెడ్డి, మారంరెడ్డి కృష్ణారెడ్డి, బత్తుల కాశయ్య, బలుసుపాటి నాగరాజు ఉన్నారు.

ప్రస్తుత వర్షాలు రైతాంగానికి మేలు

- అయినా అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

తాళ్లూరు (దర్శి): ప్రస్తుతం కురిసిన వర్షాలు రైతాంగానికి ఎంతో మేలు చేస్తాయని, అయినా రైతులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని తాళ్లూరు, కొత్తపాలెం, విఠలాపురం, శివరామపురం గ్రామాల్లో రైతుల పంట క్షేత్రాలను వ్యవసాయాధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మొన్నటి వరకు విపరీతమైన ఎండలు, ఎత్తుగాలులు వీచాయని చెప్పారు. ప్రస్తుతం వాతావరణం పూర్తిగా మారిపోయిందన్నారు. జిల్లాలో అన్నీ రకాల పంటల పెరుగుదలకు సాగుకు అనుకూలంగా మారిందన్నారు. పరిస్థితుల్లో మార్పుల ఆధారంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రెండు రోజుల్లో 83.7 మిమి వర్షపాతం నమోదైందని తెలిపారు. కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ రమేష్, శాస్త్రవేత్త డాక్టర్ శివలు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, కంది, సజ్జ, మిరప నాటుతున్న ప్రాంతాల్లో రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వరిలో ఆకు చుట్టు పురుగు, గొంగలి పురుగు ఆకు ముడతలో ఉండి పత్రహరితాన్ని గోకి తింటే ఆకులు తెల్లబడతాయన్నారు. సమస్య వరి పోకు దశలో ఎక్కువగా ఉంటుందన్నారు. పంట పలక దశలో ఉంటే తాడుతో చేసుకు అడ్డంగా రెండు నుంచి మూడు సార్లు లాగితే పురుగుల కింద పడిపోతాయని చెప్పారు. మండల వ్యవసాయాధికారి బి.ప్రసాద్‌రావు, వీఏఏలు నాగరాజు నాయక్, అశోక్, వెంకట్రావు పాల్గొన్నారు.


రైతులకు సూచనలిస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

ముండ్లమూరు (దర్శి): వర్షాలకు తడిసిన పంటను కాపాడుకోవడంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని రెడ్డినగర్, బసవాపురం, ఉల్లగల్లు గ్రామాల్లో కేవీకే కోఆర్డినేటర్ రమేష్, ఏఆర్ఎస్ శాస్త్రవేత్త వరప్రసాద్‌తో కలిసి పలు పంటలను వారు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సజ్జ పంట కోత దశలో ఉన్నందున వాతావరణం పొడిగా ఉన్న సమయంలోనే పంట కోత చేసుకోవాలన్నారు. కంది పైరులో వర్షపు నీరు నిల్వ ఉంటే వెంటనే ఆ నీటిని బయటకు పంపాలన్నారు. ఆరిన తర్వాత ఎకరానికి ఐదు కేజీల యూరియాను చేలో చల్లుకోవాలన్నారు. తడి వాతావరణం ప్రభావంతో తెగుళ్లు సోకే ప్రమాదం ఉన్నందున పైరును తరుచూ గమనిస్తూ ఉండాలన్నారు. వరి పైరును ఆకు చుట్టు పురుగు ఆశిస్తే కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్, వీఏఏలు ఆంజనేయులు, గిరిబాబు, నరేంద్ర, క్రాంతిరత్న పాల్గొన్నారు.

నల్లమలలో తగ్గుముఖం పట్టిన వర్షాలు

- కొత్తూరులో నీట మునిగిన పంట పొలాలు
- చిన్నదోర్నాల చప్టాను పరిశీలించిన ఉన్నతాధికారులు
- అలుగు పారుతున్న పెద్దబొమ్మలాపురం గండి చెరువు


చిన్నదోర్నాల వద్ద తీగలేరు ఉధృతిని పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ భాగ్యవతి

పెద్దదోర్నాల: నల్లమల అభయారణ్యంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సోమవారం తగ్గుముఖం పట్టాయి. మండల పరిధిలోని తీగలేరు వాగుకు సంబంధించి వరద ఉధృతి తగ్గక పోవటంతో చిన్నదోర్నాల వద్ద సోమవారం మధ్యాహ్నం వరకు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పాటు తీగలేరు ఉధృతికి మండల పరిధిలోని కొత్తూరులో దుగ్గెంపూడి వెంకయ్య, గంగి కాశిరెడ్డి, వెన్నా శ్రీను, మల్లెల కాశిరెడ్డి, ఆత్మకూరి మధు, వెన్నా కాశిరెడ్డి, దుగ్గెంపూడి శివారెడ్డి, తంగిరాల రెడ్డి, యేరువ వెంకటరెడ్డిలకు సంబంధించిన 26 ఎకరాల పంట నీట మునిగినట్లు వాపోయారు. చిన్నదోర్నాల తీగలేరు కాలువ పొంగి ప్రవహించటంతో మార్కాపురం, దోర్నాల రహదారిలోని చప్టాపై భారీ ఎత్తున్న గోతులు ఏర్పడి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సంఘటన స్థలానికి డీఎల్‌పీఓ భాగ్యవతి, తహసీల్దార్ శాంతి, సీఐ ప్రభాకరరావు, ఆర్‌ఐ నాగేశ్వరరావులు చేరుకుని రహదారిలోని చప్టాను పరిశీలించి మధ్యాహ్నం నుంచి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. మండల పరిధిలోని రాళ్ల వాగు వరద ఉధృతి తగ్గక పోవడంతో నల్లమల అభయారణ్యంలో ఉన్న మర్రిపాలెం ఆశ్రమ పాఠశాల సిబ్బంది పలు అవస్థలు పడ్డారు. రాళ్లవాగు పొంగటంలో పెద్దబొమ్మలాపురం గండి చెరువు నిండి అలుగు పారుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


నల్లమలలో పొంగి ప్రవహిస్తున్న రాళ్ల వాగు

ఉప ఖజానా అధికారిగా కృష్ణ

- సన్మానించిన యూటీఎఫ్ నాయకులు


కృష్ణను సత్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

దర్శి: స్థానిక ఉపఖజానా అధికారిగా ఎస్.కృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా దర్శి డివిజన్ యూటీఎఫ్ నాయకులు కృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీఓ కృష్ణ మాట్లాడుతూ సర్వీసుకు సంబంధించి ఏ సమస్యలు ఉన్నా నిరభ్యరంతరంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. డివిజన్ కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మీనిగ శ్రీను, ప్రధాన కార్యదర్శి పి.ఖాశీం, సహాధ్యక్షుడు అట్లూరి రామారావు, కోశాధికారి కె.రామారావు, దొనకొండ మండల అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రోశయ్య, తిరుపతిరెడ్డి, గంగాధర్, చెంచయ్య, సాంబశివరావు, రామిరెడ్డి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.